ప్రజాశక్తి

గురువారం 17 ఆగస్టు 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ప్రధాన పార్టీల నేతల పర్యటనలతో...

విశాఖలో రాజకీయ కాక

బాబు 2047 విజన్‌పై సొంత పార్టీ శ్రేణుల్లోనే అసంతృప్తి

పవన్ పర్యటనలకు స్పందన అంతంతే...

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ గడ్డపై ప్రతిపక్ష నేతలు తాజాగా హల్‌చల్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటనలతో విశాఖ జిల్లాలో రాజకీయ కాక రేగిందనే చెప్పొచ్చు. జనసేన అధినేత పవన్ నగరంలోని జగదాంబ జంక్షన్‌లో నిర్వహించిన వారాహి విజయ యాత్రకు జనం వేల సంఖ్యలో కదలి వచ్చారు. వచ్చిన వారిలో అతికొద్దిమంది మాత్రమే రాష్ట్రం, విశాఖ జిల్లా ఎదుర్కొంటున్న ప్రధాన ప్రజా సమస్యలను పవన్ మాట్లాడుతారేమోనని ఆశించారు. కానీ వారికి నిరాశే ఎదురైంది. 2019 నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు అవి అందుకుంటున్న పేద, సామాన్య ప్రజలను చులకన చేసేలా వీరిద్దరి ప్రసంగాలు ఉన్నాయి. పవన్ ఫ్యాన్స్, జనసేన శ్రేణులు మాత్రం అధికార వైసిపిపైనా, ముఖ్యమంత్రి జగన్‌పైనా పవన్ ఝుళిపించిన సెటైర్లు, విమర్శలకు కేరింతలు కొట్టారు. పవన్ తన రాజకీయ పర్యటనలో రాష్ట్ర, జిల్లాలోని సమస్యలను పూర్తిగా విస్మరించారనే చెప్పాలి._

విశాఖ సమస్యలపై దృష్టేది?

విశాఖ నగర జనాభాకు తగ్గట్టుగా మౌలిక వసతులు, ఫ్లైఓవర్లు, తాగునీరు, అసంఘటిత రంగ కార్మికులు అత్యధికంగా జీవనం సాగిస్తున్న విశాఖ గురించి సమస్యల ప్రస్తావన లేనే లేదు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జోలికే పోలేదు.



గాజువాకలో కూడా తన ప్రసంగం పసలేకుండా సాగింది. ఇక్కడ జనం పలుచబడ్డారన్నది స్పష్టమవుతోంది. దీంతో 2 చోట్ల నుంచి ఈ రాష్ట్రంలో పోటీకి దిగిన జనసేన అధినేత ఓడిపోయిన విషయం సర్వత్రా చర్చకు దారితీయడం వెనుక కారణం 2024 ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనూ పవన్ ఈ సమస్యల ప్రస్తావన తేలేకపోవడమే. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై నిరంతరాయంగా పోరాడుతున్న కార్మికుల సమస్య కూడా పవన్‌కు కానరాలేదు. ఎందుకంటే కేంద్రంలోని మోడీ తన ఇష్టుడు అంటూ పదేపదే పవన్ ఈ సభల్లో చెప్పుకోవడంతో ఈ సమస్యనే జనసేనాని చూడాలనుకోలేదని అర్థమవుతోంది.

బాబు పర్యటనలో మళ్లీ విజన్ లోపం...

40ఏళ్ల రాజకీయ అనుభవం ఈ దేశంలో ఉన్న నాయకుల్లో తను ఒకరంటూ పదేపదే చెప్పుకునే టిడిపి అధినేత చంద్రబాబు విశాఖలో ఆగస్టు 15న సాయంత్రం బీచ్ రోడ్డులో షో అనంతరం ఎంజిఎం పార్కులో నాన్ పొలిటికల్ సభ నిర్వహించారు. విజన్ 2047 పేరుతో జరిగిన ఈ సభలో నిజంగా పాత సీసాలో కొత్త సారా మాదిరి ఉదారవాద ఆర్థిక సంస్కరణలనే నెత్తినెత్తుకున్నారు. దీంతో సభికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. నిజంగా ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించే విజన్ ఉంటే 2019 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఆయన్ను ఓడిస్తారనే చర్చ ఇక్కడ హాజరైన వారినుంచే వ్యక్తమైంది. బాబు ఆలోచనల్లో ఎలాంటి పరివర్తనా లేదన్న చర్చ

మిగతా 2లో..

క్రీడాకారులను ఉత్సాహ పరుస్తున్న సినీ నటి శ్రీలీల

ఎపిఎల్ ప్రారంభంలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

వైభవంగా ఎపిఎల్-2 ప్రారంభం

ప్రజాశక్తి -పిఎం పాలెం : వైజాగ్ వేదికగా ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) సీజన్ - 2 బుధవారం వైభవంగా ప్రారంభమైంది. సినీ హీరోయిన్ శ్రీలీల గౌరవ అతిథిగా హాజరై క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసేందుకు బిసిసిఐ సహకారంతో ఎపిఎల్ సీజన్ - 2 నిర్వహిస్తున్నామని తెలిపారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. సీజన్-1 మంచి ఫలితాలు ఇచ్చిందని, ఇందులోని పలువురు క్రీడాకారులు ఐపిఎల్లో స్థానం దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసిఎ అధ్యక్షులు విష్ణు కుమార్‌రాజు, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, కలెక్టర్ ఎ.మల్లికార్జున జివిఎంసి మేయర్ జి.హరివెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభంలో మాట్లాడుతున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

వార్త మెయిన్‌లో..

ఖుర్దారోడ్డు - విజయనగరం మధ్య మూడోలైన్‌కు కేంద్రం ఆమోదం : డిఆర్‌ఎం

▶ వార్త 2లో..

జగనన్న కాలనీల నిర్మాణాలు వేగవంతం చేయాలి

▶ వార్త 2లో..

కబ్జా కోరల్లో కుంచుమాంబ గెడ్డ

▶ వార్త 3లో..

ఎర్రమట్టి దిబ్బలను పరిశీలిస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ఎర్రమట్టి దిబ్బలను కాపాడుకుంటాం

జనసేన అధినేత పవన్‌కల్యాణ్

వార్త మెయిన్2లో..

విద్యారంగ అభివృద్ధి, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలపై...

19 నుంచి ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : విద్యారంగ అభివృద్ధి, సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధిచేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యాన ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు విశాఖ జిల్లా మొత్తం సైకిల్ యాత్ర నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సైకిల్ యాత్ర ఈ నెల 19న భీమిలిలో ప్రారంభమై 22న గాజువాకలో ముగుస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని నాశనం చేసే విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. పాఠశాల నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలను తిరోగమన దిశలో నడిపిస్తోందన్నారు. విద్యారంగం ప్రయివేటీకరణకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, నేడు - నేడు ద్వారా మరమత్తులకు నిధులు కేటాయించాలని

మిగతా 2లో..

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మొదటి పేజీ తరువాయి..

విశాఖలో రాజకీయ కాక

పలువురిలో సాగింది. 1991 ఆర్థిక సంస్కరణలే ఈ దేశాన్ని చాలా రంగాల్లో దివాళా తీయించాయంటూ దేశ ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటే చంద్రబాబు వాటినే తన భుజాన మోసుకుంటూ విజన్ 2047 లక్ష్యాలకు ఆర్థిక సంస్కరణలే ముఖ్యమని ప్రకటించడం పలువురిని విస్మయానికి గురిచేసింది. ఈయన విజన్‌లో కూడా వైజాగ్ పారిశ్రామిక ప్రగతిలో స్టీల్‌ప్లాంట్ నిర్వహించిన పాత్ర ప్రస్తావన మచ్చుకైనా లేకపోవడం విశేషం. ఇద్దరి ప్రతిపక్ష నేతలూ తలోదారిన రాష్ట్రంలో అమల్లో ఉండే సంక్షేమ పథకాలను ఎద్దేవా చేయడం మినహా కొత్తగా చెప్పింది గానీ, చేస్తామని భరోసా కల్పించిందేమీ కనిపించలేదు.

19 నుంచి ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.3 వేలకు పెంచాలని, సన్న బియ్యం సరఫరా చేయాలని, జిఒ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు విద్యా దీవెన అందించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, వైద్య విద్యార్థుల పాలిట శాపంగా మారిన జిఒ 107, 108 రద్దు చేయాలన్న డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘర్షణ సైకిల్ యాత్ర నిర్వహిస్తుందన్నారు. ఈ సైకిల్ యాత్ర ద్వారా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను, సంక్షేమ హాస్టళ్లను, పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.రాము, నాయకులు ఎం.గుణ, హర్షిత్, తులసీరామ్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బిఎం.దివాన్ అన్నారు. బుధవారం సాయంత్రం విశాఖ కలెక్టరేట్‌లో జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లే-అవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని చర్యలూ చేపట్టాలని సూచించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయుటకు అవసరమైన విద్యుత్, సిమెంటు, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉంచాలని, సంబంధిత శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సౌకర్యాలను ఏర్పాటుచేయాలని సూచించారు. లే-అవుట్‌లలో ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. లబ్ధిదారులందరికీ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలని చెప్పారు. ప్రతి లే-అవుట్ కాలనీలో ముఖ ద్వార ఆర్చ్‌ను త్వరితగతిన నిర్మించాలన్నారు. గుత్తేదారుల సమస్యలనడిగి తెలుసుకున్నారు. వార్డు ఎమినిటీ సెక్రటరీలను స్టేజ్ అప్డేట్ చేయుటలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ, విఎంఆర్‌డిఎ ఎస్ఇ, ఇపిడిసిఎల్ ఎస్ఇ, ఎంపిడిఒలు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 19, 20 తేదీలలో ఉక్కు నగరంలో నిర్వహించే ఫొటో ప్రదర్శన కార్యక్రమ పోస్టర్‌ను ఎయు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, వాల్తేర్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పిఎన్.సేతు, ఎంవి.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వివి.రామరాజు, సభ్యులు కెఎంకె.రమేష్, సన్నీ పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు, పిఆర్‌సి బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : ఆర్టీసీ ఉద్యోగులకు ఎఎఎస్, వార్షిక ఇంక్రిమెంట్లు, పిఆర్‌సి బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విశాఖపట్నం రీజినల్ కమిటీ ఆధ్వర్యాన ఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పివి.రమణారెడ్డి, రీజనల్ కార్యదర్శి బి.నీలకంఠం మాట్లాడుతూ, విశాఖ స్టీల్ సిటీ డిపోలో ఉద్యోగులను డిపో మేనేజర్ తీవ్రస్థాయిలో వేధిస్తున్నారని, మేనేజర్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడ్-1 ఇంక్రిమెంట్ బకాయిలు చెల్లించాలని, సిక్ ఉద్యోగులకు జీతం చెల్లించాలని, గతంలో జారీచేసిన ఎడిసి సప్లింగ్ ఉత్తర్వులను అమలు చేయాలని, ఎపి జిఎల్ఐ బాండ్లను అందించాలని, మహిళా ఉద్యోగుల విశ్రాంతి గదిని పొడిగించి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండి శివరామకృష్ణ, కూర్మన్నపాలెం డిపో కార్యదర్శి డి.సాయిరాం, గాజువాక డిపో కార్యదర్శి పి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖుర్ధా రోడ్ - విజయనగరం మధ్య మూడో లైన్‌కు కేంద్రం ఆమోదం

డిఆర్ఎం సౌరవ్ ప్రసాద్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధి వాల్తేర్ డివిజన్‌లోని కుర్ధారోడ్ - విజయనగరం మధ్య మూడో లైన్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరవ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం సాయంత్రం డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారని, అందులో కుర్ధా రోడ్ - విజయనగరం మూడో లైన్‌కు 385 కిలోమీటర్ల దూరాన్ని రూ.5618 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ఆమోదం తెలిపారని వివరించారు. ఈ మూడో లైన్‌లో ఆరు రైల్వే వంతెనలతో పాటు ఒడిశా రాష్ట్రంలోని 184 కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 201 కిలోమీటర్ల మేరకు నూతన ట్రాక్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ మూడవ లైన్ నిర్మాణం ద్వారా దక్షిణ భారతదేశంలో బొగ్గు రవాణా సులభతరం అవుతుందని చెప్పారు. పారాదీప్, గోపాల్పూర్ పోర్టులతోపాటు ఒడిశా రాష్ట్రంలోని స్టీల్‌ప్లాంట్లకు రవాణా సులభతరం అవుతుందన్నారు. విశాఖపట్నం, గంగవరం పోర్టులకు, ఒడిశా స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. వాల్తేర్ డివిజన్ పరిధిలోని నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు ఇటీవల రూ.800 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వీటిలో దువ్వాడ-సింహాచలం మధ్య 20.54 కిలోమీటర్ల మూడు, నాలుగు లైన్లకు రూ.302 కోట్లు, వడ్లపూడి గేట్ జంక్షన్ నుంచి గంగవరం పోర్టు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్లకు 12 కిలోమీటర్లకు రూ.154 కోట్లు, పెందుర్తి- సింహాచలం నార్త్ స్టేషన్లో ఫ్లై ఓవర్ ప్రాజెక్టుకు రూ.183 కోట్లు, గోపాలపట్నం-విశాఖపట్నం మధ్య 15.3 కిలోమీటర్లకు రూ.159.47 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిలో మొదటి మూడు ప్రాజెక్టులకు ఇప్పటికే టెండర్లు ఆహ్వానించామని, నాలుగో ప్రాజెక్టుకు త్వరలోనే టెండర్ల ఆహ్వానిస్తామని తెలిపారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాయగడ, విశాఖపట్నం స్టేషన్ల పునర్నిర్మాణానికి పలు డిజైన్లు కేంద్రానికి సమర్పించామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. సీనియర్ డిసిఎం ఎకె.త్రిపాఠి పాల్గొన్నారు.

అమర్నాథ్ భూ అక్రమాలపై మాట్లాడినందుకే...

పవన్ కల్యాణ్‌పై విమర్శలు : కోన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : అనకాపల్లి సమీపంలోని విసన్నపేటలో మంత్రి అమర్నాథ్ చేస్తున్న రియల్ ఎస్టేట్ దందా విషయంపై పవన్ కల్యాణ్ అక్కడకు వెళ్లి మాట్లాడటంతో ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని జనసేన పిఎసి సభ్యులు కోన తాతారావు ఆరోపించారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం విశాఖను గంజాయికి అడ్డాగా మార్చిందన్నారు. వైసిపి నాయకులు రూ.42 వేల కోట్ల విలువైన భూములను ఆక్రమించారని ఆరోపించారు. గంగవరం పోర్టులో 10 శాతం వాటాలను ఎందుకు ఉపసహరించుకున్నారో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పాలన్నారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనతో వైసిపి నాయకులలో వణుకు పుడుతోందన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకరరావు మాట్లాడుతూ, దగా పడుతున్న ఉత్తరాంధ్ర గురించి పవన్ కల్యాణ్ ప్రపంచానికి తెలియపరచారన్నారు. చారిత్రాత్మక ఎర్రమట్టి దిబ్బలను రియల ఎస్టేట్‌గా వైసిపి ప్రభుత్వం మార్చిందన్నారు. ఈ నెల 17న హోటల్ దసపల్లాలో జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఉత్తరాంధ్రలో ప్రభుత్వం ద్వారా ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను పవన్ కల్యాణ్‌కు విన్నవించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జనసేన నాయకులు పరుచూరి భాస్కరరావు, పిఎస్ఎన్.రాజు, పసుపులేటి ఉషాకిరణ్, భీశెట్టి వసంత లక్ష్మి, పీతల మూర్తియాదవ్, కందుల నాగరాజు, శివ దత్తు, శ్రీనివాస్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై దృష్టి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబ లో వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వారమూ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటులో భాగంగా ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. రాజకీయ ప్రతినిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఒలు హుస్సేన్‌సాహెబ్, భాస్కర్‌రెడ్డి, వైసిపి, టిడిపి, బిజెపి, బిఎస్‌పి ఇతర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరినీ అలరించేలా 'బ్రహ్మ సో విష్ణు' చిత్రం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : గీత జ్ఞాన యజ్ఞాన్ని తనదైన శైలిలో ప్రముఖ దర్శకుడు ముప్పలనేని శివ రూపొందించిన 'బ్రహ్మ సో విష్ణు' చిత్రం అందరినీ అలరిస్తుందని రాజస్థాన్ మౌంట్ అబూ రాజయోగి మల్టీమీడియా అధినేత బికె కరుణభాయ్ అన్నారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. దర్శకుడు ముప్పలనేని శివ మాట్లాడుతూ, ప్రజాపిత బ్రహ్మ దివ్య జీవన చరిత్ర 'బ్రహ్మ సో విష్ణు' చిత్రం అన్నారు. అనంత విశ్వంలో శివ పరమాత్ముని దివ్య అవతరణ గీతా జ్ఞాన యజ్ఞాన్ని ప్రతిబింబించే విధంగా బ్రహ్మ సో విష్ణు చిత్రం తీసినట్లు తెలిపారు. హిందీలో తొలిసారిగా విడుదల కానుందని, తర్వాత మిగిలిన అన్ని భాషలలోకి డబ్బింగ్ చేస్తామని చెప్పారు. సమావేశంలో టీవీ టూరిజం ఎపి, తెలంగాణ ఇన్‌ఛార్జి డాక్టర్ మణిభూషణ్, హైదరాబాద్‌కు చెందిన బికె సరళ, బికె శివ లీల, బికె రామేశ్వరి, సత్యవతి, రజని తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి ఎపిఆర్ఒ నాగేశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా నాగేశ్వరరావు సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయనకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No. : 414 / 2023-24/PH/CMOH, Date : 16-08-2023
Number of Works : 02, Value of Works Rs. 33.40 Lakhs
Tender Opening Date : 17-08-2023,
Closing Date : 23-08-2023
Note : Further details at http://www.apeprocurement.gov.in
O/o the CMOH, **Cell No. 8886338111** **Sd/- COMMISSIONER, GVMC**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి :: ఏలూరు
ఐ.ఎ.నెం. 788/2018
ఓ.ఎస్.నెం. 270/2017

బిట్వీన్:
వల్లభనేని ధనలక్ష్మి **...పిటీషనరు /వాది**
మరియు
వడ్లపట్ల నాగజనార్ధనరావు మరియు వగైరాలు **...రెస్పాండెంట్లు**

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల పిటీషనలో 8వ రస్పాండెంటు /ప్రపోజ్డ్ 8వ ప్రతివాది అయిన బండి శ్రీనివాసరావు, తండ్రి: అప్పలరాజు, కృష్ణానగర్, నియర్ గణపతి టెంపుల్ విశాఖపట్టణం, విశాఖపట్టణం జె.సి.జె.సి. వారికి పై నంబరు గల పిటీషనులో **ది.30-08-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును.** లేని ఎడల సదరు పిటీషను ఏక పక్షముగా తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేడమైనది.

అవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు, అడ్వకేట్స్, అశోక్ నగర్,
16-8-23. ఏలూరు, ఏలూరు జిల్లా.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
Between. **S.O.P.20/2023**
Sri Koneru Sivarama Prasad ...Petitioner
And.
1.M/s HDFC Bank Limited,
2.Andhra Sugars Limited
3.Employees Provident Fund Organization ...Respondent

GENREAL NOTICE

Whereas the petitioner filed the SOP.20/2023 for grant of Succession Certificate in his favor for the share lying with the respondents 1, 2 under the folia No. 0278734 and folia No.00010045 and for the amounts of Rs.16,95,697/- lying in the account No. GRVSP/41092/27 with the 3rd respondent been invested by deceased late Sri Koneru Gangadhar Prasad.

SCHEDULE

1) 2000 shares of the First Respondent under folio No.0278734 worth 20,000/-
2) 11255 shares vide folio No.00010046 of the 2nd Respondent worth 22,510/-.
3) Provident Fund Contribution vide account No. GRVSP/41092/27.

The said SOP stands posted to **25-08-2023 at 10:30 a.m.** the public are hereby called upon to appear before the above court at 10:30 a.m. on **25-08-2023** either in person or through an Advocate in order to answer the above petition by submitting objections if any by anyone or else it will be construed that there are no objections, and the matter will be decided in favor of the above-named petitioners as prayed for. (By Order of the Hon'ble Court)

VYDYULA RAVINDRA PRASAD, Advocate
Visakhapatnam. **Cell: 98669 20001**

IN THE HONOURABLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 443/2021
Between:
Smt. DEVARAPALLI NIRMALA & 3 Others (Plaintiffs 2 an 3 being Represented by their GPA Holder i.e. 4th Plaintiff herein) . . . Plaintiff
And:
M/s. G.T.S. Industries Pvt Ltd., Rep by its Managing Director Sure Suryanarayana Murthy & 4 Others ...Defendants
To
D-4: Mr. SAGIRAJU VENKATA SUBBA RAJU,
S/o. Ramachandra Raju, Hindu, aged 58 years, Resident of Hill View Apartments, MIG 107, Plot No.8, Seethammadhara, Visakhapatnam-16.

NOTICE

Take notice that the above named Plaintiff have instituted the suit against you for declaration that the plaintiffs are the absolute owners of the plaint schedule property. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition relating to the suit on **22-08-2023 at 10-30 A.M.** In default of your appearance on that day the petition will be heard and determined in your absence.

KODURI SREENIVASA RAO
Smt. SIVA KUMARI JALADI
Advocates, S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam -43.
Visakhapatnam
Dt. 16-8-23

IN THE HONOURABLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.No. 325/2021 O.S.No.443/2021
Between:
Smt. DEVARAPALLI NIRMALA & 3 Others (Plaintiffs 2 an 3 being Represented by their GPA Holder i.e. 4th Plaintiff herein) . . . Plaintiff
And:
M/s. G.T.S. Industries Pvt Ltd., Rep by its Managing Director Sure Suryanarayana Murthy & 4 Others ...Defendants
To
R-4 : Mr. SAGIRAJU VENKATA SUBBA RAJU,
S/o. Ramachandra Raju, Hindu, aged 58 years, Resident of Hill View Apartments, MIG 107, Plot No.8, Seethammadhara, Visakhapatnam-16.

NOTICE

Take notice that the above named Petitioner have instituted the petition against you for declaration that the plaintiffs are the absolute owners of the plaint schedule property. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition relating to the suit on **22-08-2023 at 10-30 A.M.** In default of your appearance on that day the petition will be heard and determined in your absence.

KODURI SREENIVASA RAO
Smt. SIVA KUMARI JALADI
Advocates, S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam -43.
Visakhapatnam
Dt. 16-8-23

కబ్జా కోరల్లో... కుంచుమాంబ గెడ్డ

- గెడ్డను కప్పేస్తూ అనధికార నిర్మాణాలకు యత్నాలు
- వర్షాల సీజన్‌లో ముంపు సమస్యతో జనం సతమతం
- చోద్యం చూస్తూ పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి -గాజువాక :జివిఎంసి 71వ వార్డు పరిధిలోని కుంచుమాంబ గెడ్డ కబ్జా కోరల్లో చిక్కుకుని నానాటికీ చిక్కిపోతోంది. పాత రెవన్యూ రికార్డుల ప్రకారం 40 అడుగుల వెడల్పుతో ఉన్న గెడ్డ, కాలనీ ఏర్పడిన తర్వాత అంచెలంచెలుగా కబ్జాకు గురౌతూ, ఇపుడు అనేక చోట్ల 20 అడుగుల వెడల్పు కూడా లేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం 20 అడుగులు వెడల్పు ఉన్న గెడ్డను ఈ గెడ్డను సైతం కొంతమంది కబ్జాకు యత్నిస్తూ, గెడ్డలో దాదాపు సగభాగాన్ని మట్టితో కప్పేసి, నిర్మాణానికి అనువుగా చదును చేస్తున్నారు. రాజకీయనేతలు అండదండలు పుష్కలంగా ఉండడంతో ఎవరూ అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. ఫలితంగా 40అడుగులు ఉండాల్సిన ఈ గెడ్డ ఇపుడు పది అడుగులు కూడా పరిమితమై కొత్త సమస్యలకు కారణమౌతందోని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

ఇప్పటికే దత్త సాయినగర్ వద్ద గెడ్డ భారీగా కబ్జాకు గురై, కప్పుడవ్వడంతో చిన్నపాటి వర్షం కురిసినా, కుంచమాంబ కాలనీతో పాటు, దీనికి అనుకునే ఉన్న పోలీస్ స్టేషన్‌లోకి కూడా వర్షపు నీరు చేరుతోంది. గెడ్డ పరివాహక ప్రాంతంలోని ప్రభుత్వ, పోరంబోకు, గెడ్డ గోర్జి భూములతోపాటు ఇపుడు ఏకంగా గెడ్డను కూడా కప్పేస్తూ కబ్జాకు పాల్పడుతుందడడంతో వర్షాల సీజన్‌లో కాలనీ మొత్తం ముంపు బారిన ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం విశాఖ నగరంలోని అన్ని ప్రాంతాలు నగరీకరణ, అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అందులో భాగంగానే కుంచుమాంబ కాలనీ కూడా గణనీయంగా అభివృద్ధి సాధించింది. వ్యాపారపరంగా కుంచుమాంబ కాలనీ అభివృద్ధి చెందడంతో గెడ్డ అంచుల్లో ఉన్న పలువురు గెడ్డలను కబ్జా చేసి అక్కడ దుకాణాలను నెలకొల్పి వాటిని అద్దెలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గాజువాక, ఆటోనగర్ నుంచి సమైక్య అపార్ట్‌మెంట్, ఇతర అపార్ట్‌మెంట్‌ల మీదగా వచ్చే వర్షపునీరు సైతం కుంచుమాంబ గెడ్డలోనే చేరి కిందికి ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో గెడ్డలను కప్పేసి కబ్జాలకు పాల్పడడం వల్ల ముంపు ప్రమాదం నానాటికీ తీవ్రమౌతోంది. కుంచుమాంబ గెడ్డలోని నీరు సాఫీగా కిందకు ప్రవహించని పరిస్థితుల్లో ఎటువంటి నష్టం, ప్రమాదం వాటిల్లుతుందో పరిసర ప్రాంతాల ప్రజలు గతేడాది రుచిచూశారు. మూడు రోజుల పాటు నీరు నిల్వ ఉండి నానా అవస్థలు పడ్డారు. నాటి పరిస్థితులను తలుచుకుని స్థానికులు అందోళన చెందుతున్న సందర్భంలో అప్పటికంటే మరింత ఎక్కువగా గెడ్డను కప్పేస్తుండడం స్థానికులను కలవరపరుస్తోంది.

సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం గెడ్డలు, ఇతర నీటి వనరులను కప్పేయడం, ఆక్రమణలకు పాల్పడి కబ్జా చేయడం, గెడ్డ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమైనప్పటికీ, కబ్జా దారులకు ఇవేవీ పట్టడం లేదు. అంతేకాక ప్రజలు అవస్థలకు గురౌతున్నా వారికేమీ పట్టదు. అధికారులు సైతం కబ్జాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, రాజకీయ నేతలు లోపాయి కారీగా ప్రోత్సాహించడం ఇలా, పరిస్థితులన్నీ కబ్జా దారులకు అనుకూలంగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడక తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, గెడ్డ కబ్జాలపై కొరడా ఝుళిపించి, ముంపు కష్టాల నుంచి విముక్తి కల్పించాలని పలువురు కోరుతున్నారు.

దీనిపై గాజువాక తహశీల్దార్ కిరణ్ వివరణ కోరగా, తమ సిబ్బందిని పంపించి కబ్జాలపై పరిశీలన జరిపి తగుచర్యలు తీసుకుంటామన్నారు.

నిర్వాసిత కార్మిక సమస్యలపై నేడు అదానీ గంగవరం పోర్టు ముట్టడి

ప్రజాశక్తి -గాజువాక : వేతనాల పెంపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 40 రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్న అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు ఈనెల 17న గంగవరం పోర్టు ముట్టడి ఆందోళన చేపట్టనున్నట్లు కార్మిక యూనియన్ నేతలు వెల్లడించారు. న్యాయమైన డిమాండ్లతో తాము ఆందోళన చేస్తుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అదానీ గంగవరం పోర్టు యాజమాన్యంతో తాడోపేడో తేల్చుకునే లక్ష్యంతోనే పోర్టు ముట్టడి చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ ఆందోళనలో అఖిలపక్ష కార్మిక సంఘం నాయకులతోపాటు, స్థానిక ఎమ్మెల్యే కూడా హాజరవుతారని కార్మికులు తెలిపారు. 40రోజులుగా నిర్వాసిత కార్మికులు ఉద్యమిస్తున్నప్పటికీ, యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందే తప్ప, కార్మికుల డిమాండ్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించడం గానీ, లిఖితపూర్వక హామీ గానీ ఇవ్వడం లేదన్నారు అందుకే భారీఎత్తునముట్టడి ఆందోళనకు సిద్ధమైనట్లు వెల్లడించారు.

వెంగళరావుకు ఘననివాళి

నివాళులర్పిస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇటీవల హఠాన్మరణం పొందిన మాజీ కార్పొరేటర్ కొల్లాబత్తుల వెంగళరావు సంస్కరణ సభ బుధవారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. విశాఖ ఎంపి ఎంవివి. సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె.రాజు పాల్గొని వెంగళరావుకు ఘన నివాళులు అర్పించారు. వెంగళరావు కుటుంబానికి వైసిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె. అనిల్‌కుమార్ రాజు, వావిలాపల్లి ప్రసాద్, వార్డు అధ్యక్షులు చల్ల ఈశ్వరరావు, పీలా వెంకటలక్ష్మి, పి. సునీత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివ గణేష్ పాల్గొన్నారు.

మానసిక వ్యాధులకు ఉచిత వైద్యం

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ తేజస్విని

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం.గంగునాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా మెంటల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా మానసిక రోగులకు డాక్టర్ ఎన్ తేజస్విని ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ఎవరైనా మోర్చ, మానసిక రుగ్మతలు, సైకోసిస్, నిద్రలేమి, తమలో తాము నవ్వుకోవడం వంటి మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు గుర్తిస్తే, వారిని పిహెచ్‌సికి తీసుకురావాలని, ఉచితంగా వైద్యసేవల తోపాటు మందులు అందిస్తాన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ పి. సాంబమూర్తి, పిహెచ్‌ఎన్ టి.కృష్ణవేణి, మానసిక ఆరోగ్య సోషల్ వర్కర్ జి సత్తిబాబు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

ఘనంగా దుర్గాగణపతి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- సీతమ్మధార: 25వ వార్డులోని దుర్గాగణపతి ఆలయం 31వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం స్వామిని పురవీధుల్లో ఊరేగించారు. ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు .కార్యక్రమంలో జివిఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యుడు, కార్పొరేటర్ సారిపల్లి గోవిందు పాల్గొన్నారు.

ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో హోమ్ కేర్ సేవలు ప్రారంభం

వృద్ధాశ్రమాలు, నిరుపేద రోగులకు ఇంటి వద్దకే కంటి వైద్యం లక్ష్యం

హోమ్ కేర్ కంటి సేవలు ప్రారంభిస్తున్న సినీ నటి శ్రీలీల

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ ఫౌండేషన్ సహకారంతో వృద్ధాశ్రమాల్లోని రోగులకు కంటి పరీక్షలు, హోమ్ కేర్ సేవలను ఎల్‌వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో బుధవారం సినీ నటి శ్రీలీల ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ ధనవంతులకే పరిమితమౌతున్న హోంకేర్ సేవలను అనాథాశ్రమాల్లోని వృద్ధులకు, పేదరోగులకు వారి వద్దకు వెళ్లి అందించడం అభినందనీయమన్నారు. హోంకేర్ సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన స్నేహ సంధ్య ఏజ్ ఫౌండేషన్, ఎల్‌వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల నెట్‌వర్క్ డైరెక్టర్ డాక్టర్ అవినాష్ పతంగి మాట్లాడుతూ, క్యాంపస్‌కు 20కిలోమీటర్ల పరిధిలోని 25 వృద్ధాశ్రమాల్లో 1500 మందికి హోమ్‌కేర్ సేవలను అందిస్తామన్నారు. పేదలు, స్త్రీలు, పిల్లలు, వికలాంగుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామన్నారు. ఆసుపత్రి ప్రధానాధికారి డాక్టర్ భావిక్ పంచాల్ మాట్లాడుతూ హోంకేర్ సేవలను విశాఖపట్నంలోనే కాక పరిసర ప్రాంతాలకు విస్తరించే ప్రతిపాదన ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో కంటిచూపు ప్రమాదం రాకుండా నేత్ర వైద్యచికిత్స, సేవలను పేదలకు అందుబాటులోక తేవడమే లక్ష్యమన్నారు. శిక్షణ పొందిన టెక్నీషియన్స్ ఆశ్రమాలను సందర్శించి, కంటి సమస్యలు గుర్తించి, ప్రాథమిక సేవలు అందిస్తారని, అవసరమైన వారికి కంటి అద్దాలను సిఫారసు చేస్తారు. అవసరాన్ని బట్టి నేత్రవైద్యులతో వీడియో సంప్రదింపులు చేసి, సేవలను అందిస్తారన్నారు. కార్యక్రమంలో కుమార్‌రావు, సింబాసిస్ సాఫ్ట్‌వేర్ సంస్థ అధినేత ఒ.నరేష్, ఎన్‌ఎస్‌ఎన్ రాజు, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

అనధికార నిర్మాణం తొలగింపు

మూడో అంతస్తు తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

ప్రజాశక్తి-సీతమ్మధార :జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు 15వ వార్డులో అనధికారికంగా నిర్మించిన 3వ అంతస్తును బుధవారం తొలగించినట్లు టిపిఒ తేజ తెలిపారు. భవన నిర్మాణదారులు ముందుగా జివిఎంసి అనుమతి పొంది, అప్రూవల్ మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. భవన నిర్మాణదారులు అనుమతుల్లేని భవన నిర్మాణాలకు పూనుకోవద్దని సూచించారు.

స్నిగ్ధశ్రీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

పేద విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సిఐ రమేష్

ప్రజాశక్తి -భీమునిపట్నం :స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కార్యాలయంలో 60 మంది పేద విద్యార్థినులకు దుస్తులు, 10 పేద కుటుంబాలకు నెలకు సరిపడా కిరాణా సరుకులు, అనారోగ్యంతో బాధపడుతున్న ముస్లిం వ్యక్తికి రూ.10 వేలు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. అలాగే 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో టెన్త్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది పేద విద్యార్థులకు ప్రోత్సాహక నగదు రూ.లక్ష అందజేశారుకలిగొట్ల స్నిగ్ధ శ్రీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సిఐ డి.రమేష్, ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి, ఎస్ఐ భరత్‌కుమార్ రాజు, ఎంఇఒ శివరాణి పాల్గొని, సాయం అందజేశారు.

నేడు సిపిఐ జాతా ప్రారంభం

ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సత్యనారాయణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లాంటి ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకించడంతో పాటు 'రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి' నినాదంతో ఈనెల 17న ఉదయం 10 గంటలకు కూర్మన్నపాలెం దీక్ష శిబిరం నుంచి సిపిఐ జాతా ప్రారంభం కానుందని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ తెలిపారు. బుధవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. జాతా ఏర్పాట్లను పరిశీలించారు. వచ్చేనెల 8న తిరుపతిలో ముగిసే వరకు సిపిఐ బస్సు యాత్ర కొనసాగుతుందని, ప్రారంభోత్సవ కార్యాక్రమంలో ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు పాల్గొంటారన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులతో పాటు కార్మికులు నిర్వాసితులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతాను విజయవంతం చేయాలన్నారు.

మధురవాడలో మిత్సుబిషి షోరూం

షోరూం ప్రారంభిస్తున్న సంస్థ డైరెక్టర్ నోహికో

ప్రజాశక్తి-పిఎం.పాలెం: అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలలో మిత్సుబిషి అధునాతన ఏసిలను అందిస్తుందని సంస్థ డైరెక్టర్ నోహికో హాసోకవ వెల్లడించారు. బుధవారం జివిఎంసి ఆరో వార్డు పిఎం.పాలెం కార్ షెడ్ జంక్షన్ సమీపంలో మిత్సుబిషి ప్రత్యేక షోరూమ్‌ను కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నీరజ్ గుప్తా మాట్లాడుతూ నగర ప్రజల జీవనవిధానంలో ఎంతో మార్పు వచ్చిందని, అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీ కల్చర్ బాగా పెరిగిందన్నారు. దీనికి తగ్గట్టుగానే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో సంస్థ షోరూముల్లో విభిన్న వెరైటీలలో ఏసిలను అందుబాటులో ఉంచామన్నారు. షోరూం అధినేత యామీన్ మాట్లాడుతూ విశాఖలో మిత్సుబిషి ఆథరైజ్డు రెండో బ్రాంచిని మధురవాడలో అందుబాటులోకి తెచ్చామన్నారు. నాణ్యత, మన్నికతోపాటు పదేళ్ల వారెంటీతో జపాన్, థాయిలాండ్ నుంచి దిగుమతి చేసుకుని, వివిధ రకాల ఉత్పతులను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. అభిరుచి గల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్తరాంధ్ర లయన్స్ లోగో ఆవిష్కరణ

లోగో, టీషర్ట్ ఆవిష్కరిస్తున్న సినీ హీరోయిన్ శ్రీలీల, రవికృష్ణ

ప్రజాశక్తి- సీతమ్మధార: ఆంధ్రప్రదేశ్ ప్రీమియర్ లీగ్, ఉత్తరాంధ్ర లయన్స్ జట్టు లోగో, టీషర్టును సినీ హీరోయిన్ శ్రీలీల బుధవారం ఆవిష్కరించారు. ఎపిఎల్ ప్రారంభోత్సవ వేడుకకు వచ్చిన శ్రీలీల, ఈసందర్భంగా ఉత్తరాంధ్ర లయన్స్ జట్టు ప్రతినిధి కాయల రవికృష్ణతో కలిసి, లోగో, టీషర్టులను ఆవిష్కరించారు. ఎపిఎల్‌లో విజయం సాధించాలని కాంక్షిస్తూ, ఉత్తరాంధ్ర లయన్స్ జట్టు క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ ఆల్ ది బెస్ట్ తెలిపారు

ఆశావర్కర్ల పట్ల చులకన భావం తగదు

ధర్నాలో ఆశాల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మణి

డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఆశా వర్కర్ల పట్ల చులకన భావం మానుకోవాలని, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపడం తగదని ఆశావర్కర్ల సంఘం, విశాఖ జిల్లా గౌరవాధ్యక్షురాలు కె.మణి విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బుధవారం రామా టాకీస్ దరి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కార్యాలయం వద్ద తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఆశావర్కర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించి ,వేధింపులు, ఒత్తిళ్లు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఆశావర్కర్లతో ఇంజిక్షన్ బాక్సలు మోయిస్తూ చులకనగా చూడడం మానుకోవాలని డిమాండ్ చేశారు. సెల్‌ఫోన్ సమస్య పరిష్కరించాలని కోరారు. ఆశాల సమస్యలపై స్పందించి పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేయక తప్పదని హెచ్చరించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ జగదీశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై డిఎంహెచ్ఒ స్పందిస్తూ, ఆశావర్కర్ల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిస్తానని హామీఇచ్చారు.

అదనపు టోల్ ఫీజు వసూలును నిరసిస్తూ ధర్నా

అగనంపూడి టోల్‌ప్లాజా వద్ద ఆందోళన చేస్తున్న లారీ ఓనర్స్

ప్రజాశక్తి -గాజువాక : అదనపు టోల్ ఫీజు వసూలును నిరసిస్తూ అగనంపూడి టోల్‌ప్లాజా వద్ద ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గాజువాక, అనకాపల్లి జివిఎంసి పరిధిలో ఉన్నప్పటికీ, ఆ రెండు ప్రాంతాలు విశాఖ జిల్లాలో లేవని టోలుప్లాజా నిర్వాహకులు అదనపు టోల్ ఫీజు కట్టాలని ఒత్తిడిచేసి కట్టించుకోవడం దుర్మార్గమన్నారు సబ్బవరం టోల్ ప్లాజా వినియోగంలోకి వచ్చి రెండేళ్లు గడస్తున్నా ఇచ్చిన మాట ప్రకారం అగనంపూడి టోల్‌ప్లాజా తొలగించకపోవడం దారుణమన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కేశవరపు శ్రీను మాట్లాడుతూ అనకాపల్లి, గాజువాక జివిఎంసి పరిధిలో ఉన్నప్పటికీ, గాజువాక ఆర్‌టిఒ పరిధి అనకాపల్లి జిల్లాలో ఉండడంతో విశాఖ జిల్లాకు నాన్‌లోకల్ అంటూ ఒకవైపు రూ.335, రెండోవైపు రూ.165 చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. గతంలో రెండు వైపులా చెరో రూ.165 వసూలు చేసిన టోల్‌ప్లాజా కాంట్రాక్టర్లు కుంటిసాకులతో రెట్టింపు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. గడచిన మూడు రోజులుగా వాహనదారులకు ఎటువంటి సమాచారం లేకుండా ఫాస్ట్ ట్రాక్‌లో టోల్ ఫీజు అదనపు ఛార్జీలు కట్‌చేసి వసూలు చేస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని, అదనంగా కట్ చేసి టోల్‌ఫీజును వాపసు చేయాలని కోరారు.

దీనిపై దువ్వాడ సిఐ బి.శ్రీనివాసరావు సూచనలతో టోల్‌ప్లాజా కాంట్రాక్టర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిగాయి. గాజువాక ఆర్‌టిఒ పరిధిలోని లారీలకు పాతపద్ధతిలో లోకల్ టోల్ ఛార్జీల వసూలుకు అంగీకారం కుదిరింది. లారీ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ నాయకులు పినబాల మహేష్ అధ్యక్షతన జరిగిన ఆందోళనలో లారీ ఓనర్స్ నెల్లి శ్రీనివాసరావు, గొన్న తాతారావు, జాజుల సూరిబాబు, కోట్ని శ్రీను, జి రామారావు, గొల్లవిల్లి శ్రీను, విందుల నర్సింగరావు, రాజు, వెంకటరావు, లారీ ఓనర్స్, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు అభినందన

అవార్డు స్వీకరిస్తున్న తహశీల్దార్, తర్లువాడ కార్యదర్శి

గోపాలపట్నంలోఉత్తమ పురస్కారాలు అందజేస్తున్న భాస్కరరావు

ప్రజాశక్తి -ఆనందపురం :స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న ఆనందపురం తహశీల్దార్ లోకవరపు రామారావు, తర్లువాడ గ్రామ కార్యదర్శి కరుణాకరరావు, తర్లువాడ అగ్రికల్చర్ అసిస్టెంట్ బి.దీపిక, లోడగలవానిపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్ వినోద్‌లను తోటి సిబ్బందితోపాటు స్థానిక నేతలు, ప్రజలు అభినందిస్తున్నారు.విశాఖలో జరిగిన జిల్లాస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున నుంచి వీరు పురస్కారం కింద మెమొంటో, ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

గోపాలపట్నం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్న జివిఎంసి ఎనిమిదో జోన్ 91, 92 వార్డు సచివాలయ కార్యదర్శి మణికుమార్, శానిటేషన్ సెక్రటరీ సన్యాసిరావు, ఔట్ సోర్సింగ్ సూపర్‌వైజర్ దమ్ము శ్రీనివాసరావులను పలువురు అభినందించారు. ఉత్తమసేవలు అందించిన వీరు స్థానిక కుమారి కల్యాణ మండపంలోజరిగిన వేడుకలో జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు నుంచి పురస్కారాలు స్వీకరించారు. కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -పిఎం పాలెం : పిఎం పాలెం సబ్‌స్టేషన్ యార్డ్ మరమ్మత్తుల దృష్ట్యా ఈ నెల 18న, శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇఇ మండల అప్పల నాయుడు తెలిపారు.ఇఇ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలతో గాయత్రినగర్, స్టేడియం, పిఎం పాలెం మొదటి బస్ స్టాప్, విజేత సూపర్ మార్కెట్, వాకర్స్‌పార్క్ ఏరియా, తదితర ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నవోదయ ఆరో తరగతి ప్రవేశపరీక్ష దరఖాస్తు గడువు 25వరకు పెంపు

ప్రజాశక్తి -పిఎం.పాలెం: కొమ్మాది సమీపంలోని నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును మరోమారి పెంచారు. వచ్చే విద్యాసంవత్సరంలో నవోదయ విద్యాలయాల్లో ఆరవ తరగతి ప్రవేశం కోరుతూ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీని ఆగష్టు 25 వరకు పొడిగించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో www.nvs.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి,దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు పుట్టిన తేది, కేటగిరీ, మీడియం, అంగవైకల్యం, వంటి వివరాలలో అవసరమైన సవరణలు చేసుకునేందుకు గడువు తేదీ తర్వాత మరో రెండు రోజుల పాటు అవకాశం ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు.

అపూర్వ కలయిక

32 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి -గాజువాక :1990-91 బ్యాచ్‌పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గాజువాక లయన్స్ క్లబ్ హాల్‌లో మాజీ సైనికులు జయరాం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. 32 ఏళ్ల కిందట కలిసి చదువుకున్న వారంతా మళ్లీ ఒకచోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, కుశల ప్రశ్నలతో ఆనందంగా గడిపారు. కుటుంబ సమేతంగా పూర్వ విద్యార్థులంతా హాజరవ్వడంతో ఆ ప్రాంగణమంతా సందడి నెలకొంది. వివిధ వృత్తులు,ఉద్యోగ వ్యాపారాలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా, తమ బిజీ షెడ్యూల్‌ను ఒకరోజు పక్కనబెట్టి, ఆత్మీయ సమ్మేళనానికి వచ్చారు. ఈ సందర్భంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కెఎన్ఆర్ ఫౌండేషన్ కరణంరెడ్డి నరసింగరావును పూర్వ విద్యార్థులంతా సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ ద్వారా పూర్వ విద్యార్థులందరినీ, నరసింగరావు శాలువా, మెమొంటోతో సన్మానించారు. కార్యక్రమంలో దువ్వాడ ఎఎస్ఐ నరసింగరావు, డిజిటల్ ఎక్స్‌ప్రెస్ అధినేత బాలకుమార్, ఎమ్ఆర్ స్కూల్ అధినేత రియాద్, సోనా జీన్స్ అధినేత జబ్బార్, పద్మావతి, కృష్ణ, గంగవరం తాతారావు, రాజు, మోహన్, రామకృష్ణగౌడ్, అచ్చిరెడ్డి, శ్రీను, గురయ్య, రబ్బాని, సుదర్శనరావు, బాలకృష్ణ పాల్గొన్నారు..

ఎయు టాపర్‌గా సెయింట్ ఆన్స్ విద్యార్థిని

వసంతలక్ష్మిని అభినందిస్తున్న సెయింట్ ఆన్స్ యాజమాన్యం

ప్రజాశక్తి -ములగాడ : బిఎస్‌సి, ఎంపిసి ఫలితాల్లో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని సూరిశెట్టి వసంతలక్ష్మికి ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో ఫస్ట్‌ర్యాంకు లభించింది.. మూడేళ్ల మార్కులకు 9.86/10 గ్రేడింగ్ పాయింట్లు సాధించి ఎయు టాపర్‌గా నిలిచింది. వసంతలక్ష్మి ప్రతిభపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, తోటి విద్యార్థులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో వసంతలక్ష్మిని కాలేజీ యాజమాన్యం ఘనంగా సత్కరించి, అభినందించింది.

వసంతలక్ష్మి ఇంటర్మీడియట్‌లోనూ సెయింట్ ఆన్స్‌లో చదివి 10/10 పాయింట్లు సాధించింది.సామాన్య కుటుంబానికి చెందిన వసంతలక్ష్మి చదువులోనే కాకుండా ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా, యూనిసెఫ్ ప్రాజెక్టులో పీర్‌లీడర్‌గా వ్యవహరించి బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తూ కాలేజీకి మంచిపేరు, గుర్తింపు తేవడంపై హర్షం వ్యక్తమౌతోంది.

గోర్జ పూడ్చి రోడ్డు ఏర్పాటు

పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

ప్రజాశక్తి-చోడవరం

భూముల విలువకు రెక్కల రావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాగులు, వంకలు గెడ్డలను కబ్జా చేస్తున్నారు. ఇలా ఓ వ్యక్తి మండలంలోని నరసయ్యపేట వద్ద గోర్జుకు ఇరువైపులా ఉన్న భూములకు అనుసంధానం కోసం ఏకంగా గోర్జను పూడ్చి రోడ్డు వేస్తున్నారు. అయినా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు.

నరసయ్యపేట బ్రిడ్జి వద్ద గోర్జులో నుండి వర్షాలు ఎక్కువగా వచ్చినప్పుడు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. లక్ష్మీపురం ఆయకట్టు పొలాలు, చెరువు నుండి వచ్చే వరద నీరు ఈ గోర్జువాలు ద్వారా శారదా నదిలోకి వెళుతుంది. పూర్వం వరదల సమయంలో నరసయ్యపేట గ్రామంలోకి వరద నీటి ముంపు ఉండేది. పొలాలు కూడా మునిగిపోయేవి. దీంతో బ్రిటిష్ ప్రభుత్వ కాలంలోనే పొలాలు, గ్రామాలను నీటిముంపు నుండి తప్పించేందుకు వడ్డాది-చోడవరం మెయిన్ రోడ్డుకు నాలుగు కానాలతో బ్రిడ్జిని నిర్మించారు. దీంతో ఈ గోర్జు ద్వారా వరద నీరు ఎటువంటి ఆటంకం లేకుండా శారదా నదిలోకి వెళుతుంది. గతంలో ఓ వ్యాపారి గోర్జు పూడ్చివేతకు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు.

గోర్జు మధ్యలో నుండి వేస్తున్న రోడ్డు

ప్రస్తుతం ఓ వ్యక్తి గోర్జుకు ఇరువైపులా ఉన్న భూముల అనుసంధానం కోసం గోర్జువాలును కప్పేసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గోర్జులో నీరు పోయేందుకు గొట్టాలు వేసి పూడ్చుతున్నారు. అయితే భవిష్యత్తులో గొట్టాల్లో మట్టి పేరుకుపోయి నీటి ప్రవాహం ఆగిపోతుందని, దీని వల్ల నీరు నిల్వ ఉండిపోయి పొలాలు, నరసయ్యపేట గ్రామం ముంపునకు గురయ్యే ప్రమాదముందని గ్రామస్తులు అంటున్నారు. తక్షణమే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి గోర్జు పూడ్చివేత చర్యలను అరికట్టాలని, గ్రామానికి నీటి ముప్పు లేకుండా కబ్జాను అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న నాగజగదీష్

చంద్రబాబు దృష్టికి జిల్లా సమస్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి : 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో సమాఖ్య వాక్‌కు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును విశాఖ విమానాశ్రయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరావు కలిసి జిల్లా సమస్యలను, రాజకీయ పరిస్థితులను వివరించారు. మూడు సుగర్ ఫ్యాక్టరీలు మూతపడడంతో రైతాంగం చెరకు ఉత్పత్తిని ఆపేశారని, వాటిని నమ్ముకున్న కార్మికులు, ఉద్యోగులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. వారికి రావలసిన జీతాల బకాయిలు, రైతులకు పేమెంట్లు ఇవ్వకపోవడంతో వారి జీవితాలు రోడ్డున పడ్డాయని పేర్కొన్నారు. సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రోయిన్ల ఏర్పాటు, మరమ్మతులకు రూ.ఐదు కోట్లు నిధులు ఇస్తే జిల్లాలో కొంత మేరకు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ఇ కార్యాలయం లేకపోవడంతో రైతాంగ సమస్యలు చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు. విస్సన్నపేట భూములపై ఆర్డీవో విచారణ కమిటీ విషయాన్ని బహిర్గతం చేయలేదని, టిడ్కో గృహాలు నేటికీ లబ్ధిదారులకు ఇవ్వకపోవడం, టిడిపి హయాంలో మంజూరు చేసిన లబ్ధిదారులను రద్దు చేసి విశాఖ దక్షిణ నియోజకవర్గం లబ్ధిదారులకు కేటాయించారని వివరించారు. ఈ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామన్నారు. అలాగే జిల్లా రాజకీయ సమీకరణాలు, పార్టీ అంతర్గత విషయాలను చంద్రబాబుకు నాగ జగదీష్ వివరించారు.

మణిపూర్ మారణకాండపై సిపిఎం నిరసన ర్యాలీ

ప్రజాశక్తి- సబ్బవరం

మణిపూర్ మారణకాండను నిరసిస్తూ సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఆధ్వర్యంలో స్థానిక దుర్గమాంబ ముఠా కలాసీ సంఘం కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా సాగుతున్న నరమేదాన్ని, దానికి కారకులైన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలన్నారు. దాడులకు పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని, బాధితులందరికీ పునరావాసం, రక్షణ వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం 5, 6 షెడ్యూల్‌లో ఉన్న ప్రాంతలన్నింటిపైన అక్కడి గిరిజనులకు గల అన్ని హక్కులు పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గమాంబ ముఠా కలాసీ సంఘ అధ్యక్షులు బర్ల రమణ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ చేస్తున్న కార్మికులు, సిపిఎం నాయకులు

విస్సన్నపేట భూ కుంభకోణంపై అవాస్తవాలు మాట్లాడటం తగదు

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని కశింకోట మండలం, బయ్యవరం రెవెన్యూ పరిధి విస్సన్నపేట సర్వే నెంబర్ 195/2లో జరిగిన భూ కుంభకోణం, అక్రమ లేఅవుట్‌పై వైసీపీ నాయకులు అవాస్తవాలు మాట్లాడటం తగదని జనసేన నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 15న వైసిపి నాయకులు, కొద్ది మంది రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, నిర్మాణ సంస్థ అధిపతులు కలిసి వివాదాస్పద భూముల్లో పత్రికా సమావేశం నిర్వహించి ఈ భూములన్నీ జిరాయితీ అని, అందులో ఎటువంటి భూఆక్రమణ, చట్ట ఉల్లంఘన జరగలేదని చెప్పడం దారుణమన్నారు. డి-పట్టా భూములు, అసైన్డ్ భూములు, కొండలు, గెడ్డలు ఆక్రమణకు గురి కాకపోతే ఎందుకు ఉమ్మడి జిల్లా కలెక్టర్, లోకాయుక్త ఏర్పాటు చేసిన విచారణ నివేదికలు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు దూలం గోపి, మల్ల శ్రీను, తాడి రామకృష్ణ, తాకాశి సత్యం దొర, బర్నికాన రాము, గంగుపాం జగదీశ్, శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు.

పిహెచ్‌సి కంటింజెంట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కంటింజెంట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని కంటింజెంట్ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షులు పి.దుర్గారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన కంటింజెంట్ వర్కర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కంటింజెంట్ వర్కర్లుగా గత 25 సంవత్సరాల నుండి పని చేస్తున్న వారిని నేటికీ పర్మినెంట్ చేయకపోవడం సరికాదని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వాలు కంటింజెంట్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని హామీలు ఇచ్చినా ఎవరూ అమలు చేయలేదన్నారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణతో పాటు డ్రెస్సింగ్ ఇతర పనులు వర్కర్లకు అప్పగిస్తున్నారని, కనీసం సెలవులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. 15 క్యాజువల్ లీవ్ ఇవ్వాల్సి ఉండగా మెడికల్ ఆఫీసర్లు సెలవులు లేవని చెబుతున్నారని, అనేక ఆసుపత్రుల్లో 24 గంటలు డ్యూటీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్, కంటింజెంట్ వర్కర్లను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల నేషనల్ హెల్త్ మిషన్‌లో కలిపి జీతాలు ఇస్తున్నారని, దాని నిబంధన ప్రకారం వీరికి ప్రతి ఏటా 15 సెలవులు ఉన్నాయని, వాటిని ఎక్కడా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. అనారోగ్యం ఇతర కారణాలతో సెలవు పెడితే జీతంలో కోతలు పెడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హితవుపలికారు. కంటింజెంట్ వర్కర్ల సమస్యలపై భవిష్యత్తులో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు శేషు, కార్యదర్శి సూర్యప్పారావు, కొణతాల నూకరాజు, సూరయ్యమ్మ, వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో అమ్మ ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు

ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- కె.కోటపాడు

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం కొరువాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9, 8 తరగతుల విద్యార్థులకు పిఎంవైఎ-ఎస్ఎఎస్‌విఐ, ఎన్ఎంఎంఎస్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం కె.కమలకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ బోర్డు సభ్యుల చేతులు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే తప్పనిసరిగా మంచి ర్యాంక్‌లు సాధించవచ్చని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్‌ను వినియోగించుకొని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా ప్రిపేర్ అయి మెరిట్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ట్రస్టు సేవలను హెచ్ఎం, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజరు సింగంపల్లి అర్జున, సభ్యులు ఆర్‌కె.నాయుడు, లెక్కల సత్యనారాయణ మాస్టార్, సబ్బవరపు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఒసి గ్యాస్ డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి - పరవాడ

వేతనాలు పెంపుదల చేయాలని కోరుతూ పరవాడ ఫార్మసిటీని అనుకొని ఉన్న ఐఓసి గ్యాస్ డ్రైవర్లు బుధవారం ఆందోళన చేపట్టారు. వీరికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ లారీ డ్రైవర్లకు యాజమాన్యం ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ సూరిబాబు మాట్లాడుతూ డ్రైవర్ల సమస్యలను పరిష్కారానికి యాజమాన్యం వెంటనే చర్చలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ఆర్ నాయుడు, దేవుడు, తాతారావు, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య పేద విద్యార్థులకు విద్యా వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి

శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం కళ్యాణ మండపంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సుమారు 200 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రూ. 2 లక్షలు విద్యా వేతనాలు పంపిణీ చేశారు. వీటిని రోటరీ క్లబ్ మాజీ గవర్నర్, చార్టెడ్ అకౌంటెంట్ మడిపల్లి రామారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, ఊరుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. దేవస్థానం ఇస్తున్న విద్యావేతనానికి తన మామ గ్రంధి హనుమంతరావు పేరు మీద రూ.50 వేలు విరాళం అందించారు. తొలిత శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్ అందుకున్న విద్యార్థులు, నిర్వాహకులు

బహుమతులు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి- సబ్బవరం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1992 - 97 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు విరాళం అందజేశారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. 1992-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పిబివిఎస్ఎన్.రాజు (బుచ్చిరాజు) ఆధ్వర్యంలో రూ.10వేలు విరాళం అందజేసి, ఈ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విరాళం అందజేసిన పూర్వ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిల్లంపల్లి ఈశ్వరరావు, గొర్లి దేముడు, బోకం కృష్ణ, పిల్లల శేఖర్, రాజేష్, బాల, సంజీవ్, సత్యనారాయణ, కిరణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని తుమ్మపాల గుండాలవీధి అంగన్వాడీ కేంద్రం-4లో మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో 10 నుండి 16వ తేదీవరకు హాజరు నమోదు చేయకపోవడం, స్టాక్స్‌లో హెచ్చు తగ్గులు ఉండడం చూసి అంగన్వాడీ టీచర్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ ఉన్నతాధికారులకు వెంటనే ఫోన్లో సమాచారం అందించి అంగన్వాడీ సెంటర్ మీద దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ సెంటర్‌ను గుండాల వీధి మెయిన్ రోడ్డు పక్కకు మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈపిఓపిఆర్డి కె.ధర్మారావు, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్య కుమారి చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, మార్టూరు సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు పాల్గొన్నారు.

గొర్రెపోతు అపహరణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని ఉప్పవరం గ్రామంలో మంగళవారం రాత్రి గంగిరెడ్డి శ్రీనివాసరావుకు చెందిన రూ.20వేలు విలువైన గొర్రెపోతును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. గతంలో ఎంజైనాపురం గ్రామంలో కోళ్లు, గొర్రెపోతులు దొంగతనాలు జరిగాయి. ఆ గ్రామంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించడంతో అక్కడ ఆగాయి. పక్కనే ఉన్న ఉప్పవరం గ్రామంలో దొంగతనాలు ప్రారంభమయ్యాయి. దొంగతనాలు అరికట్టాలని గ్రామ ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు కోరారు.

విద్యార్థులకు మోటివేషన్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం

మండలంలోని వెంకన్నపాలెం కేంద్రంగా పని చేస్తున్న రాజు ఎడ్యుకేషన్ డెస్క్ ఆధ్వర్యంలో బుధవారం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్జులకు మోటివేషన్ పుస్తకాలను నిర్వాహకుడు రాజు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులు నిరంతరం చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 21 రోజులు లైఫ్ ఛేంజ్ ఆక్టివిటీ, సెల్ఫ్ నోటీస్ బోర్డ్, రోజుకొక పదం అనే ఒక ప్రాజెక్ట్‌ను అరంభించినట్లు తెలిపారు.

పుస్తకాలు చూపుతున్న విద్యార్థులు

శిథిలావస్థలో పశు వైద్యశాల

- ఎప్పుడు కూలిపోతుందోనని భయాందోళనలో సిబ్బంది
- ఆసుపత్రిలో సామాగ్రికి రక్షణ కరువు

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంది. ఈ కాలంలో కురుస్తున్న వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదం ఉందని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. 1999లో ఈ భవనం నిర్మాణం జరిగింది. 2000 సంవత్సరంలో ఈ భవనాన్ని నాటి మాడుగుల ఎమ్మెల్యే రెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పశువైద్యశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు కేటాయించలేదు. గత పదేళ్లుగా ఈ భవనం బీటలు వారి స్లాబ్ మొత్తం వర్షం పడితే కారిపోతుంది. ఆసుపత్రిలో సామాగ్రి ఎక్కడ ఉంచాలో తెలియని పరిస్థితిలో సిబ్బంది సతమతమవుతున్నారు. దీనికి తోడు కిటికీలు, ఆసుపత్రి వెనక భాగం గుమ్మం తలుపులు వర్షానికి నానిపోయి విరిగిపోయాయి. ఒక తలుపు పూర్తిగా లేదు. రాత్రి సమయంలో ఆసుపత్రిలో సామాగ్రి పోతాయేమో అన్న భయంతో ఉద్యోగాలు చేస్తున్నామని, భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ప్రాణాపాయ స్థితిలో ఉంటున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిరోజూ పశువుల ఆసుపత్రికి సుమారు 100 పాడి పశువులను రైతులు వైద్యం కోసం తీసుకొస్తారు. వీటితోపాటు మేకలు, గొర్రెలు, కుక్కలు, కోళ్లకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే మందులు, సామాగ్రి ఎక్కడ పెట్టాలో తెలియని పరిస్థితి నెలకొందని సిబ్బంది చెబుతున్నారు. పశువులకు సరైన వైద్యం అందించడానికి సదుపాయం కరువైందని సిబ్బంది అంటున్నారు. భవనం చుట్టూ తుప్పలు, డొంకలు అధికంగా ఉండడంతో భవనంలోకి పాములు వస్తున్నాయని భయాందోళన చెందుతున్నారు. భవనం కూలడానికి సిద్ధంగా ఉందని, ఈ విషయమై జిల్లా అధికారులకు తెలియజేసినా పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారని, ప్రజా ప్రతినిధులు కనీసం భవన మరమ్మతులైన చేయిస్తారని వారి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరుకున్న పశువుల ఆసుపత్రిని తొలగించాలని, నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మాణం చేయాలని వైద్య సిబ్బంది, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

బీటలు వారిన పశు వైద్యశాల భవనం,

వెనుక భాగంలో శిథిలమైన భవనం, ఊడిపోయిన తలుపులు, కిటికీలు

ద్వారకానగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా

ఆందోళన చేస్తున్న ద్వారకానగర్ వాసులు

ప్రజాశక్తి-చోడవరం

చోడవరంలోని ద్వారక నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు తాహశీల్దార్, ఎంపీడిఓ, గ్రామపంచాయతీ, విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద బుధవారం ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ద్వారకా నగర్ సంక్షేమ సంఘం, దళిత విముక్తి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ మాట్లాడుతూ చోడవరం పంచాయతీ 11, 12 వార్డుల్లో గల ద్వారకా నగర్‌లో 50 ఏళ్లకు పైగా 300 కుటుంబాలు నివాసముంటున్నాయని తెలిపారు. వారికి తగినన్ని మంచినీటి కుళాయిలు, సిమెంట్ రోడ్లు, మురుగునీరు కాలువలు, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్లకు కరెంటు లేదన్నారు. ఈ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. కోర్టు కేసులు ఉన్నాయంటూ సాకులు చెబుతున్నారని, కాని మౌలిక సదుపాయాలు కల్పించవద్దని కోర్టు చెప్పలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత విముక్తి ప్రతినిధులు బంకపల్లి అప్పారావు, బి.సన్యాసమ్మ, కిలపర్తి జగదీష్, ద్వారక నగర్ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు ఎస్.సంజీవ్వె, ఎస్కే హుస్సేన్జా, డి బోడయ్య, వి సతీష్, ఎస్ ఈశ్వరి, దావీదు, మోతి పేరమ్మ, తారాబి, చిన్నయ్య, డి బాబు, డి చంటి, ఎస్కే శ్రీను, ఎస్కే రెహమాన్, డి గొల్లయ్య, జగదీష్, రాజబాబు, జ్యోతి, బషీర్, డి.మహేష్, లక్ష్మి పాల్గొన్నారు.

ఇన్వెర్టరును అందజేసిన శ్రీనివాసరావు

వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్‌కు ఇన్వెర్టరు వితరణ

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ భవనానికి పట్టణానికి చెందిన యువకుడు, వాకర్ బొడిగ శ్రీనివాసరావు కొత్త ఇన్వెర్టర్‌ను బుధవారం అందజేశారు. పట్టణంలో బ్యాటరీ అమ్మకాలు చేసే శ్రీనివాసరావు రూ.19,500 విలువ చేసే ఈ ఇన్వెర్టర్‌ను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ సభ్యులు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, కోశాధికారి తటవర్తి సూర్యనారాయణ, విశ్రాంత జలవనరుల శాఖ ఉన్నతాధికారి కోకా రాంబాబు, విశ్రాంత పంచాయతీ ఇవో రాయవరపు కన్నం నాయుడు, విశ్రాంత కోర్టు ఉద్యోగి కాకి రామకృష్ణ, కిరాణా వ్యాపారి చింతల శ్రీరామ్మూర్తి, విశ్రాంత ఎక్సైజ్ ఉద్యోగి కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం

ప్రజాశక్తి-వడ్డాది

బుచ్చయ్యపేట మండలం వడ్డాది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా నగదు పురస్కారాలు అందజేశారు. ఈ ఏడాది 500పైన మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులు గగన్ తేజ, సందీప్, అభిషేక్, యస్వంత్‌లకు ఒక్కొక్కరికీ రూ.1000 చొప్పున నగదు, ప్రశంసా పత్రం అందించారు. పూర్వ విద్యార్థులు ఆది పోలిబాబు, దొండా వరహాలబాబు, కృష్ణంరాజు, రవి, నాగేష్, ప్రసాద్, హెచ్ఎం శేషుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు పశుసంపదపై శ్రద్ధ కనబర్చాలి

ప్రజాశక్తి- సబ్బవరం

పాడి రైతులు పశు సంపదపై శ్రద్ధ కనబర్చాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు అన్నారు. మండలంలోని అంతకాపల్లి పంచాయితీ శివారు రావలమ్మపాలెం గ్రామంలో చింతకల్లాల వద్ద బుధవారం జిల్లా పశుగణాభివద్ధి సంస్థ ఆర్థిక సహాయంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని చొక్కాకుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ రైతులకు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి.ప్రసాదరావు, ఈఓ డాక్టర్ బి.రామమోహనరావు లేడదూడల పెంపకంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలో ప్రథమ బహుమతి సబ్బవరపు అప్పలనాయుడు, ద్వితీయ బహుమతి గెడ్డం సత్యనారాయణ, తృతీయ బహుమతి సబ్బవరపు అక్కునాయుడుల లేగ దూడలకు లభించాయి. ఈ సందర్భంగా ఆయా రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడుబాబు, ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ కె.ఉషా కుమారి, డాక్టర్ భానుబాబు, డాక్టర్ బి.సంధ్య, అంతకాపల్లి, గుళ్లేపల్లి పశువైద్యాధికారులు డాక్టర్ జి.అరుణ, డాక్టర్ ఎస్.సౌజన్య పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న వైసిపి నేత చొక్కాకుల వెంకటరావు

మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి

ప్రజాశక్తి-అనకాపల్లి : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమం స్థానిక రింగ్ రోడ్డు వద్ద అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు బండి అప్పారావు, వాసుపల్లి తాతయ్యలు, బొబ్బిలి గోవిందరాజులు, ముగడా అప్పారావు, పిట్ట సూర్యారావు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల రుణాలు పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట

కశింకోట మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో తాళ్ళపాలెం, అచ్చుతాపురం గ్రామాల్లోని డ్వాక్రా సంఘాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎంసిపి) రుణాలు రూ.10 లక్షలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపిఎమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రుణాలు పొందిన వారు అసలు వడ్డీతో తిరిగి సకాలంలో కట్టాలని, తీసుకున్న రుణాలతో మెరుగైన జీవనోపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు శ్రీను, రామకృష్ణ, విఓఏలు నాగేష్, రూప పాల్గొన్నారు.

హెటిరో పైప్ లైన్‌ను అడ్డుకుంటాం

మత్స్యకారుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-నక్కపల్లి: హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్త పైప్ లైన్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన మహా శాంతియుత ధర్నా 617 వ రోజుకు చేరింది. బుధవారం ఆందోళన శిభిరం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో మత్స్యకారులు పైప్ లైన్ కు వ్యతిరేకంగా బాణాలు ఎక్కిపెట్టి వినూత్న రీతి లో నిరసన తెలిపారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ వ్యర్ధ రసాయన జలాలను సముద్రంలోకి వదలడానికి కొత్త పైపు లైన్ వేసుకోవడానికి ఇచ్చిన అను మతులు రద్దు చేయాలని, భవిష్యత్తులో పైపులైను వేసుకోవడానికి అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ 617 రోజుల నుండి ఆందోళన చేస్తున్నా నేటి వరకు సమస్య పరిష్కారంకు మార్గం చూపక పోవడం దారుణమన్నారు. కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వ ఎటువంటి కుట్రలు పన్నినా పైప్ లైన్ అడ్డుకుంటామని స్పష్టంచేశారు. అవసరం అయితే ప్రాణాలైనా వదులుకుంటాం అని, న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

ఎం.సత్యనారాయణ, నాయకులు జీ.సోమేశ్వరరావు, కె.భూలోక, వి.దేవుడు, కె.కాశీరావు, బి.గుర్రన్న సి.హెచ్.సోమేష్, బి.నూకరాజు, పి.కాశీ,కె.కాశీరావు, తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్

ఎండిన వరి ఆకు పరిశీలన

ప్రజాశక్తి- నక్కపల్లి: వర్షాలు ముఖం చాటేయడంతో ఎండుతున్న వరి ఆకు, ఉడిచిన వరి దుబ్బులను సంరక్షించుకోవాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు సూచించారు. మండలంలోని బుధవారం చిన రామ భద్రపురం, గొడిచెర్ల, ఉద్దండపరం, కాగిత గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సిబ్బందితో కలిసి ఎండుతున్న వరి ఆకు మడులను, వరి దుబ్బులను పరిశీలించారు. సంరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాలు కురవక పోవడంతో వరి ఆకు, ముడిచిన వరి ఎండిపోతుందని ,నీటి సదుపాయం ఉన్న రైతులు జీవతడి అందివ్వాలన్నారు. 2 గ్రాముల యూరియా లేక 3 గ్రాములు 19:19:19 లేక మల్టీ కే 13:0:45 లను లీటర్ నీటిలో కలిపి ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. వేసిన ప్రతీ పంటని ఈ- పంటలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న గిరిజనులు

41వ రోజుకు రిలే దీక్ష

ప్రజాశక్తి-కోటవురట్ల: అణుకు గ్రామానికి రహదారి, పాఠశాల సౌకర్యం కల్పించాలంటూ గిరిజనులు చేపట్టిన దీక్షలు బుధవారం 41 రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరం వద్ద సిపిఎం నాయకులు మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా గిరిజన ప్రాంత ప్రజల బతుకులు అలానే ఉన్నాయని, వారికి కనీస వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

పెద్దేరు కాలువ మరమ్మతు పనులు

ప్రజాశక్తి-రావికమతం: పెద్దేరు రిజర్వాయర్ కాలువ మరమ్మతు పనులను కవగుంట, చిన్నపాచిల, బుడ్డిబంద, పొంగలిపాక, శివరాంపురం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు మరమ్మతులను చేపట్టారు. ఆయా గ్రామాల కు చెందిన రైతులు అవరువాడ సమీప ప్రాంతం వద్దు సిమెంటు, పిక్క, ఇసుకతో కాంక్రీట్ వేసి గుంతలను పూడ్చారు.ఆవురువాడ నుంచి రిజర్వాయర్ వరకు పలు చోట్ల రైతులు గండ్లు కొట్టడంతో పూర్తిగా చివరకు వరకు నీరు రాని పరిస్థితి నెలకొందని కవగుంట, పొంగలిపాక, చిన్నపాచుల గ్రామాల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దాసరి సూర్య కుమారి, కోమటి శంకర్రావు, సత్తిబాబు, పొంగలిపాక ఉప సర్పంచ్ భాస్కరరావు, రిజర్వాయర్ కాలువ సూపర్వైజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు చేయిస్తున్న నేతలు

పిఆర్‌టియు సభ్యత్వాల నమోదు

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం పిఆర్‌టియు సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని సంఘం ప్రతినిధులు చేపట్టారు. దేవవరం, ఒడ్డిమెట్ట, ఉద్దండపురం పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సంఘ ప్రతినిధులు సమావేశమై మాట్లాడారు. అనంతరం పలువురికి పి ఆర్‌టియు సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు తోడపు వెంకట రమణ, ప్రగడ శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లల చలపతిరావు, జిల్లా కౌన్సిలర్ ఎం.శ్రీధర్, డి.నాగాచారి, ఎస్కే భాషా, ప్రసాద్, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

నమోదు చేస్తున్న నేతలు

గోవిందరావుకు సిఐగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి- నర్సీపట్నంటౌన్: నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గోవిందరావుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతు లభించింది. గతంలో ఆయన నర్సీపట్నం డివిజన్ లోని పలు పోలీస్ స్టేషన్ లలో ఎస్ఐ హెూదాలో పనిచేశారు. ఇంటిలిజెన్స్ ఎస్ఐగా కీలక పదవి బాధ్యతలు నిర్వహించారు. గోవిందరావును బుధవారం పలువురు అభినందించారు.

ఉప సర్పంచ్ రాజీనామా

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో చీడిగుమ్మల పంచాయతీ ఉప సర్పంచ (వైసిపి) అయిన కసిరెడ్డి సత్యనారాయణ వార్డు సభ్యత్వానికి, ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. బుధవారం మధ్యాహ్నం తన రాజీనామా పత్రాన్ని గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజుకు అందజేశారు. రాజీనామా చేయడానికి కారణం ఏమిటని

విలేకర్లు ప్రశ్నించగా ఉప సర్పంచ్ పదవికి తాను సమయం కేటాయించలేక న్యాయం చేయలేకపోతున్నానని ఆయన తెలిపారు. ప్రస్తుతం గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబుకు ఆయన స్వయాన బావ కావడంతో మండల అంతా ఈ విషయంపై తీవ్ర చర్చ జరుగుతుంది. అలాగే పంచాయతీలో మరో ఇద్దరు వార్డు సభ్యులు, ఒక ఎంపిటిసి పార్టీపై కొంత అసంపూర్తితో ఉన్నారని తెలిసింది.

సిపిఐ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక బ్యాంక్ కాలనీ అపార్ట్మెంట్ వద్ద సిపిఐ ప్రచార జాతా గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఇద్దరు సంపదను అమ్మడం, తాకట్టు పెట్టి ఓట్ల కోసం అనవసరమైన పథకాలు అమలు చేస్తున్నారన్నారు.పంచాయతీ నిధులు ఇవ్వకుండా పరిపాలన చేయడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర, రాష్ట్ర నిరంకుశ పాలన ఎండగడుతూ సిపిఐ ప్రచార బస్సు యాత్ర విశాఖపట్నం నుండి ఈనెల 17తేదీ నుండి చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొట్టికి సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, నల్లవెల్లి శ్రీరామమూర్తి, శ్రీరంగ రాంబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరిస్తున్న నాయకులు

సోషల్ మీడియాలో ప్రచారం చేయాలి

-మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే గణేష్ కృషి - వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: సోషల్ మీడియా వేదికగా వైయస్సార్ పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాలుగు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటిసి, పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ, కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు సీఎం జగన్మోహన్ రెడ్డిని తిట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. ఋషికొండపై భవనాలపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు అబద్ధపు మాటలు చెబుతూ ప్రజల్లోకి వెళ్తున్నారని దీన్ని తిప్పుకొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గీతం కాలేజీలో 4 ఎకరాల భూ ఆక్రమణ జరిగిందని ఇవి వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు విజన్ 2047 అంటూ ప్రజలను మభ్యపెట్టి మోసగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. జిల్లాలో అన్నింటికన్నా బలమైన నియోజకవర్గం నర్సీపట్నం కనబడుతోందని కొనియాడారు.మెడికల్ కాలేజీ నర్సీపట్నంలో నిర్మించడానికి ఎమ్మెల్యే గణేష్ పట్టుదలతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, గొలుగొండ మండలం జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్

కొండబాబుకు మాతృ వియోగం

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు, టిడిపి నేత కొప్పిశెట్టి కొండబాబు మాతృమూర్తి కొప్పిశెట్టి కృష్ణమ్మ (84) బుధవారం అనారోగ్యంతో ఉపమాకలో మృతతి చెందారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ ,మాజీ జడ్పిటిసి సభ్యులు టిడిపి నేత కురుందాసు నూకరాజు, రాజకీయ పార్టీల నాయకులు కొండబాబును పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు.

సమస్యలపై ముఠా కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ముఠా కార్మికులకు ఎటువంటి చట్టాలు అమలు కాలేదని బుధవారం నర్సీపట్నంలో ముఠా కార్మికులు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా స్థానిక జీసిసి బంకు ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, ముఠా కార్మికులకు శ్రమకు తగిన ఫలితం అంద లేదన్నారు. పని భద్రత, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, పింఛనుతో కూడిన సమగ్ర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో అనారోగ్యంతో మరణించిన ముఠా, రిక్షా కార్మిక కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణగా నిలవాలని కోరారు. ఏదైనా ప్రమాదం జరిగితే ముఠా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, పనిగంటలు, కనీస వేతనాలు అందించాలని సూచించారు.నిత్యావసర వస్తువుల ధరలు కరెంటు, పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్ బస్ ఛార్జీలు పెరగడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ముఠా కార్మికులకు సమగ్ర చట్టం అమలుకు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ముఠా కార్మిక సంఘం నాయకులు ఎం. రమణ, అర్జున్, నానాజీ,రాజు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిఐటియు నేత రాజు

ఆందోళన చేస్తున్న పాడి రైతులు

పాడి రైతుల ఆందోళన

ప్రజాశక్తి-కోటవురట్ల:గత ప్రభుత్వంలో పాడి రైతులు నిర్మించుకున్న మినీ గోకులం బిల్లులు చెల్లించాలంటూ బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గత ప్రభుత్వంలో రైతులకు పశువుల షెడ్డుల నిమిత్తం రైతు వాటా పది శాతం చెల్లించి మినీ గోకులం పేరుతో నిర్మాణాలు చేపట్టినా ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని పాడి రైతులు తెలిపారు.మండలంలో నిర్మాణాలు చేపట్టిన రైతులకు కాకుండా సాయి బాలాజీ కంపెనీ పేరుతో నిధులు దారి మళ్లడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. అనంతరం ఎంపీడీవో కాశీ విశ్వనాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పెట్ల నరేష్, శ్రీనివాసరావు సహ పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

రుత్విక్ కు మెమెంటో అందజేస్తున్న ప్రిన్సిపల్

రుత్విక్‌కు అభినందనలు

ప్రజాశక్తి- నర్సీపట్నం:ఈ నెల 4,5,6 తేదీలలో నిర్వహించిన నేషనల్ యోగా ఆన్ లైన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానం సాధించిన విద్యార్థి దవరసింగి ఆదిత్య రుత్విక్ ను ప్రిన్సిపాల్ సహ పలువురు అభినందించారు. నర్సీపట్నం ఎంజేపీ ఏపీ బీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న దవరసింగి ఆదిత్య రుత్విక్ నేషనల్ ఆన్ లైన్ యోగా ఛాంపియన్ షిప్ పోటీల్లో మూడో స్థానం సాధించాడు. ఈ మేరకు బుధవారం ప్రశంసాపత్రం, మెమెంటోను పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎన్.వెంకటరెడ్డి , ఏపీ యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు పుల్లేటి సతీష్, ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు అందజేసి రుత్విక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీబీ పట్నం హైస్కూల్ హెచ్ ఎం అప్పారావు, పీఆర్‌టీయు జిల్లా ప్రతినిధి డీవీఎస్ రావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, యోగా టీచర్ దవరసింగి రాంబాబు, నరిశే హరిప్రసాద్ పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

ప్రజాశక్తి-నక్కపల్లి: మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి వర్థంతి కార్యక్రమాన్ని బుధవారం నక్కపల్లిలో బీజేపీ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పాకలపాటి రవిరాజు, మండలశాఖ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పోలినాటి నానాజీలు పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శానాపతి సూర్యారావు, కొల్నాటి అప్పారావు, దేవర రామకష్ణ, తిరునగరి గణేశ్ పాల్గొన్నారు.

ఎఎస్ఐ నూకరాజుకు సన్మానం

ప్రజాశక్తి-గొలుగొండ:కేడీపేట పోలీస్‌స్టేషన్ ఏఎస్సై నూకరాజును బుధవారం ఏఎల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నాగ భూషణం ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. పాఠశా లకు సంబం ధించిన విద్యార్థు లకు ఎన్‌సిసిలో శిక్షణ ఇవ్వడంపై ఈ సన్మానం నిర్వహించినట్లు హెచ్ఎం తెలిపారు.

సన్మానం చేస్తున్న హెచ్ఎం

ఉత్తమ అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి -రావికమతం: రావికమతం మండలం ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ ఉత్తమ అవార్డుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ, అంకితభావంతో కష్టపడి పని చేసినందుకు తనను గుర్తించి ఉత్తమ అవార్డును ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని మరింత ఉత్సాహంతో పని చేస్తానని ఆయన తెలిపారు. మోహనకు జిల్లా ఉత్తమ అవార్డు రావడంపై మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షులు, కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి, సంఘం అధ్యక్షులు గట్టెడ్డి గణేష్, కార్యదర్శి శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

గొలుగొండ:గొలుగొండ ఎస్సై ఎం.నారాయణరావుకు ఉత్తమ సేవా పురస్కారం అందింది. ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

అవార్డు స్వీకరిస్తున్న మోహన్

అవార్డు స్వీకరిస్తున్న ఎస్ఐ

బస్ సర్వీస్‌కు వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మాకవరపాలెం మండలం పాపయ్య పాలెం గ్రామానకు ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బుధవారం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు , నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ధీరజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, ఎంపిటిసి సత్తిబాబు, స్థానిక నాయకులు రుత్తల రాజుబాబు (నాయుడు), లోవరాజు , శ్రీను పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నేతలు

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘననివాళి

72వ వార్డులో పేదలకు దుప్పట్లు పంపిణీ

శీలానగర్‌లో నివాళి అర్పిస్తున్న పెట్రోల్ బంక్ సిబ్బంది

ప్రజాశక్తి -గాజువాక : 72వ వార్డులో యాత శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశయన సంక్షేమ సంఘం అధ్యక్షులు అండి బోయిన అప్పారావు ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 114వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, హైకోర్టు న్యాయవాది, ఎపి స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మీ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరల పంపిణీ చేశారు.కార్యక్రమంలో పితాని శంకరరావు, పూడి రమణ, వెంపాడ అప్పారావు, వానపల్లి పైడిరాజు, చప్పిడి నాగరాజు, గెద్దాడ అప్పలరాజు, నెల్లి వెంకటరమణ, ఉండపల్లి శ్రీనివాసరావు, గొందేసి కుంచయ్య రెడ్డి, ఒడిబోయిన శంకర్, బత్తిన రాము నీలావు అప్పారావు, ఒడిబోయిన అలేఖ్య అధిక సంఖ్యలో మహిళలు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

శీలానగర్ అనురాధ పెట్రోల్ బంక్ వద్ద...

సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకుని శీలానగర్ అనురాధ పెట్రోల్ బంకు వద్ద లచ్చన్న విగ్రహానికి బంకు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లచ్చన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి కలిసి పని చేయాలని నిర్ణయించారు.

కశింకోట :మండలంలోని సోమవారం గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి, సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు, ఆర్మీ ఉద్యోగి కంఠపురెడ్డి మానస లచ్చన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన వ్యక్తి లచ్చన్న అని, ఆయన ధైర్య సాహసాలకు మెచ్చి ప్రజలు ఇచ్చిన గౌరవమే సర్దార్ అని పేర్కొన్నారు. దేశ స్వతంత్ర్య పోరాటంలో పాల్గొని అనేక చార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి దుర్గ నాయుడు, జెర్నూరిపోతల నూకునాయుడు, పాల సంఘం అధ్యక్షులు గుడూపు ప్రసాద్, గొంతిని నాయుడుబాబు, తెరపల్లి శ్రీను, తాడేలు సూరిబాబు, నారిపల్లి ప్రసాద్, గొంతిని శివకృష్ణ, కాశీదేవుల నానాజీ, కొండయ్య పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆరాధ్యుడు గౌతు లచ్చన్న

కలెక్టరేట్ (విశాఖ) : స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని గ్రీన్ పార్క్ జంక్షన్‌లో బుధవారం నిర్వహించారు. ముందుగా గౌతు లచ్చన్న విగ్రహానికి వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాల పెన్నిధిగా గౌతు లచ్చన్న పేరుపొందారని కొనియాడారు. జాతీయ బిసి సంఘం రాష్ట్ర కన్వీనర్ పితాని ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో కేసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శయన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో గౌతు లచ్చన్న విగ్రహానికి ఆ సంఘం అధ్యక్షులు తోట వాసుదేవరావు పూలమాల వేసి నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తోట, హరిశంకర్, భాస్కర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం ఐటిడిఎ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరతతో ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం 3వ తరగతి నుండి సబ్జెక్టు టీచర్లతో బోధిస్తామని చెప్తున్నప్పటికీ ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం ప్రభుత్వ విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రధానోపా ధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ సబ్జెక్టు టీచర్లను భర్తీ చేయడంలో చూపలేదని విమర్శించారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సి. హెచ్. నాగేశ్వరరావు, పి. దేముడు పలువురు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.